డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌కు సీఎం నివాళి



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



తన మనవడి వివాహానికి హాజరుకావాల్సిందిగా కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమూద్ అలీ దంపతులు. చిత్రంలో ఎమ్మెల్యే కేటీఆర్ తదితరులు

మైటోకాండ్రియా పనితీరుపై ప్రొటీన్స్ ప్రభావం

సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఒకే తరహా ప్రొటీన్ కణజాలం ఒకేలా పనిచేసినప్పటికీ, మైటోకాండ్రియాలోని ప్రొటీన్ పనితీరును అందులో ఉన్న లిపిడ్స్ ప్రభావం చూపుతాయని సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడయింది. సెంటర్ ఫర్ మాలిక్యులర్ బయాలజీలో డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి పరిశోధనలో వెలుగులోకి వచ్చిన అంశాలు నేచర్ కమ్యూనికేషన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. మొక్కలు, జంతువుల్లో శ్వాస క్రియలో మైటోకాండ్రియా కణాల లోపల ఉన్న పొరల్లో రసాయన ప్రక్రియ జరుగుతుంది. ఇది జీవుల మనుగడకు కీలకం. మైటోకాండ్రియా లోపలి పొరల్లో కీలకమైన కార్డియోలిపిన్ పరిశీలించిగా నిర్మాణాల్లో తేడాలను గుర్తించారు. ఈ విభిన్న కార్డియో లిపిన్‌లు వివిధ రకాల కణాలు వేర్వేరు పరిస్థితుల్లో మనుగడ సాగించేందుకు సహకరిస్తాయని డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి బృందం పరిశోధనల్లో తేలింది.



బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

మాదిగ అమరుల త్యాగాల మీద మందకృష్ణ భోగాలు

- టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ


బర్కత్‌పుర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరుల త్యాగాల పునాదుల మీదనే మందకృష్ణ మాదిగ భోగాలు అనుభవిస్తున్నారని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. 30ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో అమరుల కుటుంబాలను మందకృష్ణ ఏనాడూ పరామర్శించలేదని విమర్శించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో.. వర్గీకరణ ఉద్యమ అమరుల కుటుంబసభ్యులు మునుగు అంజయ్య, ఇందిరమ్మ, నడిమోది కావేరి, పొన్నాల యాదయ్యలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అగ్రకుల నేతల ఇళ్లలో పెళ్ళిళ్లు, చావులకు వెళ్లే సమయం ఉన్న మందకృష్ణకు అమరుల కుటుంబాలను పరామర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు. ఆయన బీజేపీతో కుమ్మక్కై, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా అమలు కాకుండా కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మార్చి 1న అన్ని జిల్లా కేంద్రాల్లో అమరుల సంస్మరణ కార్యక్రమం, మార్చి 19న హైదరాబాద్‌లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరుల కుటుంబాల్లో ఇంటికి ఒక ఉద్యోగం, రూ.50 లక్షల ఆర్థిక సహాయం చేయాలని వంగపల్లి డిమాండ్ చేశారు.

ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్ల శాఖ రోల్ మోడల్



జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్‌కు ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్లను పంపిణీ చేస్తున్న పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్లశాఖ రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు ఛైర్మన్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ వీవీ శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ఇంటర్ అపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్(ఐసీజేఎస్)లో భాగంగా శుక్రవారం చంచల్‌గూడలోని సీకా హాల్‌లో రాష్ట్రంలోని అన్ని జైళ్లకు రూ.2కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన హై టెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రాతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఐసీజేఎస్ వ్యవస్థలో క్రిమినల్ జస్టిస్‌లో ప్రధాన స్తంభాలైన పోలీస్, కోర్టులు, జైళ్లు, ప్రాసిక్యూషన్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ల డేటాబేస్‌లను డిజిటల్‌గా లింక్ చేయడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేయవచ్చని అన్నారు. డిజిటలైజేషన్‌లో పోలీస్, జైళ్లశాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని కొనియాడారు. జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ జైళ్లలో నూతన టెక్నాలజీ వినియోగంపై ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా జైళ్ల డీజీ, ఐజీల సదస్సులో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారని తెలిపారు. కార్యక్రమంలో ఐజీ వై.రాజేష్, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు నవాబ్ శివకుమార్ గౌడ్, రామచందర్, కళాసాగర్, సంతోష్‌రాయ్, లక్ష్మీశ్రీనాథ్, వెంకటేశం, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర, జిల్లా, సబ్ జైలు అధికారులకు హైటెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను అందజేశారు.



ఎల్జీబీటీక్యూ హిస్టరీ మంత్ సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్‌లోని లామాకాన్‌లో లెస్బియన్, గే, బై సెక్సువల్, ట్రాన్స్ క్వీర్ వ్యక్తుల హక్కుల మీద చర్చాగోష్ఠి జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు సునీల్‌కుమార్ రెడ్డి, సీనియర్ నటుడు ఎల్‌బీ శ్రీరాం, సీనియర్ జర్నలిస్టు ప్రేమమాలినితో పాటు పలువురు హక్కుల కార్యకర్తలు, రచయితలు పాల్గొని వివిధ అంశాలపై సంభాషించారు.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



సింహ వాహనంపై విహరిస్తున్న శ్రీవారు



కళాకారుల నృత్య ప్రదర్శన

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వెంకటేశ్వరస్వామి యోగ నరసింహస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సింహ వాహనంపై ఊరేగింపు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కర్పూర హారతులు సమర్పించారు. భక్త జన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కుంభమేళాలో హోటల్ రూమ్ పేరుతో రూ.30 వేలు టోకరా

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): కుంభమేళాలో హోటల్ రూమ్ ఇస్తామని చెప్పిన సైబర్ నేరగాళ్లు ఓ వ్యక్తి నుంచి రూ.30 వేలు కాజేశారు. బంజారాహిల్స్‌కు చెందిన వీవీకే రమణప్రసాద్ ప్రయాగ్‌రాజ్ వెళ్లేందుకు ప్లాన్ చేసుకున్నాడే. ఉత్తరప్రదేశ్ టూరిజం వెబ్‌సైట్ ద్వారా హోటల్ త్రివేణి దర్శన్ హోటల్ బుక్ చేసుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. కాసేపటి తర్వాత ఓ వ్యక్తి ఫోన్ చేసి గదులు ఖాళీగా ఉన్నాయని, రూ.30 వేలు అవుతుందని చెప్పాడు. ఈ మేరకు రమణప్రసాద్ డబ్బులు చెల్లించాడు. ఈ నెల 24న స్నేహితులతో కలిసి కుంభమేళాలో స్నానం చేసి హోటల్ త్రివేణి దర్శన్‌కు వెళ్లారు. అక్కడ సిబ్బందిని సంప్రదించగా మోసపోయినట్లు గ్రహించాడు. అక్కడి నుంచి నగరానికి వచ్చిన అనంతరం బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్యాధికారంతోనే ఏ జాతికైనా మనుగడ

- బీసీ మేధావుల ఫోరం చైర్మన్ చిరంజీవులు



అభివాదం చేస్తున్న చిరంజీవులు, దాసు సురేష్, రాజ్‌కుమార్, గంజి శ్రీనివాస్ తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారం సాధిస్తేనే ప్రజాస్వామ్యంలో ఏ జాతికైనా మనుగడ ఉంటుందని బీసీ మేధావుల ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు అన్నారు. రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'పద్మశాలి కులగణనపై శాస్త్రీయ అవగాహన, రాజకీయ ప్రాధాన్యత'పై సమావేశం జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకటి రాజ్‌కుమార్, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ తదితరులతో కలిసి చిరంజీవులు మాట్లాడారు. గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే, ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే లెక్కల్లో చాలా తేడా ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జనాభా తగ్గిందని, ఓసీ జనాభా పెరిగిందన్నారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేకపోవడంతో అన్ని రకాలుగా నష్టపోతున్నామని,కొన్ని జాతులు నశించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. .తెలంగాణలో అతి పెద్ద ఐదు బీసీ కులాలలో ఒకటైన పద్మశాలి సామాజిక వర్గానికి ప్రాధాన్యం దక్కడం లేదన్నారు. రాష్ట్రంలో చేతి వృత్తులు నాశనమయ్యాయని ఆయన ఆరోపించారు. 35 లక్షలు ఉన్న తమ జనాభాను 14 లక్షలుగా చూపించడం దారుణమని రాజ్ కుమార్ అన్నారు. ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలస వెళ్లిన వారిలో పద్మశాలీలే ఎక్కువగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్, సంఘం నాయకులు బూర మల్లేశం,వేముల బాలరాజు, అప్పం శ్రీనివాస్, బి.నవీన్, గుంటి నగేష్, రాజేశ్వరి పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న డా. చిన్నారెడ్డి

ప్రజావాణికి 868 అర్జీలు

బేగంపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 868 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ప్రజావాణి ఇన్‌చార్జి డా.చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 87, విద్యుత్ శాఖకు 58, రెవెన్యూకు 23, ఇందిరమ్మ ఇళ్లకు 636, ఇతర శాఖలకు 64 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

బేగంపేట ఇన్‌స్పెక్టర్‌గా ప్రసాద్‌రావు

బేగంపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బేగంపేట ఇన్‌స్పెకర్‌గా ప్రసాద్‌రావు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన రామయ్యను రాష్ట్ర సచివాలయం సెక్యూరిటీ వింగ్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో వచ్చిన ప్రసాద్‌రావు గతంలో అబిడ్స్, బంజారాహిల్స్‌లో ట్రాఫిక్ విభాగంలో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు తొలి ప్రాధాన్యం ఇస్తామని, మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలుంటాయన్నారు. రౌడీషీటర్లపై నిఘా ఉంటుందన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ ది హిందూ, ఎంసీహెచ్ మార్కెట్ ఫీడర్ల పరిధిలోని వెంకట్ ప్లాజా, ఒర్రా,కృష్ణా జువెల్లర్స్, పోచమ్మ బస్తీ, అపరాజిత కాలనీ, సాదత్ మంజిల్, ఎంసీహెచ్ మార్కెట్, ఎస్ఆర్టీ కాలనీ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11కేవీ రాజీవ్ నగర్, భరత్ నగర్ ఫీడర్ల పరిధిలోని కల్యాణ్ నగర్, రాజీవ్ నగర్, బీఎస్ పురి, జయంతి నగర్, శ్రీరామ్ నగర్, కల్యాణ్ నగర్ పార్క్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

బ్యాంక్ మేనేజర్‌ను బెదిరించి రూ.15 వేలు అపహరణ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): బస్సు దిగి ఇంటికి వెళ్తున్న బ్యాంకు మేనేజర్ వద్ద గుర్తుతెలియని దుండగులు నగదు అపహరించారు. మధురానగర్‌కు చెందిన కృష్ణారావు ఎస్బీఐ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవలే కుటుంబ సభ్యులతో కలిసి చిలకలూరిపేట వెళ్లిన కృష్ణారావు శుక్రవారం తెల్లవారుజామున ఎస్సార్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద బస్సు దిగాడు. నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా యాక్టివా వాహనంపై వచ్చిన ఇద్దరు అగంతకులు కృష్ణారావును అడ్డగించి మొబైల్ ఇవ్వాలని బెదిరించారు. తన వద్ద సెల్‌ఫోన్ లేదని చెప్పగా నిందితుల్లో ఒకడు కృష్ణారావు చెంపపై కొట్టాడు. ఆయన కింద పడిపోవడంతో ప్యాంటు జేబులో ఉన్న రూ.15వేలు, బ్యాగులు తీసుకొని ఉడాయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

సెల్‌ఫోన్ల చోరీ నిందితుల అరెస్ట్

అమీర్‌పేట, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ హాస్టళ్లలోకి ప్రవేశించి సెల్‌ఫోన్లను చోరీ చేస్తున్న ఇద్దరిని ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.4.5 లక్షల విలువైన 28 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి శుక్రవారం వివరాలను వెల్లడించారు. మెదక్ జిల్లాకు చెందిన కట్ట నవీన్, విటల్‌రాజు స్నేహితులు. వీరు హాస్టళ్లలో నిద్రిస్తున్న వారి సెల్‌ఫోన్లను చోరీచేసి విక్రయిస్తున్నారు. ఎస్ఆర్‌నగర్, దుండిగల్, మేడ్చల్ పరిధిలో వీరు చోరీలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేశారు.

మైనర్‌పై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

పంజాగుట్ట, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని నమ్మించి మైనర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డ వ్యక్తిని పంజాగుట్ట పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అమీర్‌పేటకు చెందిన వెంకటేష్(27) రాయదుర్గంలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్నాడు. అదే మాల్‌లో పనిచేస్తున్న మైనర్‌ను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. గత నవంబర్‌లో ఆమెను తన గదికి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు కేసును పంజాగుట్ట పీఎస్‌కు బదిలీ చేశారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

బేగంపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ జెక్ కాలనీలోని పార్థివ్ లంగ్ కేర్ సెంటర్‌లో మార్చి 2న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఈఎన్‌టీ డాక్టర్ రాధ ఓ ప్రకటనలో తెలిపారు. కంటి పరీక్షలు చేయడంతో పాటు రోగుల సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దీపక్ రెడ్డి తదితరులు

దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు

- 9న అర్హుల గుర్తింపు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా పరికరాలను పంపిణీ చేయనున్నట్లు బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎర్రగడ్డలోని రాయల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మార్చి 9వ తేదీన నిర్వహించే కార్యక్రమానికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో దివ్యాంగులు హాజరుకావాలని సూచించారు. అర్హులను ఆ రోజు గుర్తించి లబ్ధిదారులకు అవసరమైన పరికరాలను తయారుచేయించి తర్వాత పంపిణీ తేదీని ప్రకటిస్తామన్నారు. చేతి కర్రలు, వాకర్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, కృత్రిమ దంతాలు, కృత్రిమ కాళ్లు, చేతులు, మొబైల్ ఫోన్లు అందిస్తామన్నారు. బీజేపీ నాయకులు మనోహర్, ప్రేమ్‌కుమార్, గంగరాజు, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

అధ్యయనం చేయకుండానే ఎస్సీ వర్గీకరణ

- మాల సంఘాల ప్రతినిధులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మంద కృష్ణమాదిగ మాల సామాజిక వర్గాన్ని అణిచివేసే ప్రక్రియ పెట్టుకున్నారని, మాలల అస్తిత్వం లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారని పలువురు వక్తలు ఆరోపించారు. వివిధ మాల సంఘాల ఆధ్వర్యంలో జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ విధానాలతో మాల, మాల అనుబంధ కులాలకు అన్యాయం జరిగిందంటూ శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మాల సంఘాల జేఏసీ నాయకుడు మందాల భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. సుప్రీంకోర్టు డైరెక్షన్స్ పాటించకుండానే, క్షేత్రస్థాయిలో పర్యటించకుండానే, అధ్యయనం చేయకుండానే వర్గీకరణ చేపట్టారని వారు ఆరోపించారు. ప్రొ. కుమారస్వామి, మామిడి నారాయణ, నర్సయ్య, రఘుపతి, శంకర్, నాగరాజు, సైదులు, ప్రభాకర్, బాబూరావు, అర్జున్ పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్‌ను కలిసి శుభాకాంక్షలు చెబుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి

- ఖైరతాబాద్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి)



సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది

శాంతి కమిటీ సభ్యుల సమావేశం

పంజాగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసం నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఆవరణలో పంజాగుట్ట సబ్ డివిజన్ పరిధిలోని శాంతి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంజాగుట్ట, మధురానగర్ పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు శోభన్, శ్రీనివాస్ వర్మ, డీఐ శ్రావణ్ కుమార్, శాంతి కమిటీ సభ్యులు కృష్ణ శర్మ, తేజో కుమారి, హనుమంత్ రావు, మహమ్మద్ అక్బర్, ఎస్ఐలు పాల్గొన్నారు.

మాజీ హోంగార్డుపై కేసు నమోదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌ను బెదిరించిన మాజీ హోంగార్డుపై కేసు నమోదైంది. చింతల్‌బస్తీకి చెందిన కిషోర్‌కుమార్ ఆర్టీఏలో హోంగార్డుగా పనిచేసి మానేశాడు. ఈ నెల 27న జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 2లో వెళ్తున్న ఓ వాటర్ ట్యాంకర్‌ను ఆపి డబ్బులు డిమాండ్ చేశాడు. డ్రైవర్‌కు అనుమానం రావడంతో యజమానికి సమాచారం ఇచ్చాడు. మాజీ హోంగార్డుతో మాట్లాడుతూనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. కిషోర్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోరబండ సీఐ, డీఐ బదిలీ

బోరబండ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న సుంకర వీరశేఖర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చార్మినార్ ఎస్‌హెచ్‌ఓగా.. ఇదే స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భూపాల్‌గౌడ్‌ను చాదర్‌ఘాట్ డీఐగా బదిలీ అయ్యారు. జూబ్లీహిల్స్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన సీఐల మధ్య జరుగుతున్న కోల్డ్‌వార్ బదిలీ వరకు వచ్చిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. చార్మినార్ ట్రాఫిక్ సీఐ ఎం.సురేందర్ బోరబండ సీఐగా, జి.సైదులు డీఐగా రానున్నారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

పంజాగుట్ట, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగులకు పాల్పడటంతో పాటు తాను ఎన్ఐఏ అధికారినని, ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి పలువురి వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని పంజాగుట్ట పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన సురేష్‌కుమార్ రావు(25) గచ్చిబౌలిలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ఓ ల్యాబ్‌లో అసిస్టెంట్‌గా పనిచేశాడు. అదే ప్రాంతానికి చెందిన గోపి అనే యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌ను పరిచయం చేశాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం సోమాజిగూడలోని ఓ బార్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారన్న సమాచారం మేరకు పంజాగుట్ట పోలీసులు బార్‌పై దాడి చేశారు. సురేష్‌కుమార్ రావును అదుపులోకి తీసుకుని విచారించగా బెట్టింగులతో పాటు ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురి వద్ద డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు అంగీకరించాడు.

ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ డే వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

అమీర్‌పేట, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): టైలర్స్ డేను పురస్కరించుకుని ఎస్ఆర్‌నగర్‌లోని ఈడబ్ల్యూఎస్ కాలనీలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి కుట్టు మెషీన్లను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను పదవిలో ఉన్నా లేకున్నా నింతరం ప్రజల మధ్యనే ఉంటానన్నారు. ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూతురు నర్సింహ, రాము యాదవ్, బీబీ దుర్గా, ఝాన్సీ, స్వప్న, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

రెడీమేడ్ వస్త్రాల మార్కెట్ నుంచి టైలర్ షాపుల నిర్వాహకులు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారని సనత్‌నగర్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ నజీర్ అన్నారు. అంతర్జాతీయ టైలర్స్ డేను పురస్కరించుకుని అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయ ఆవరణలో అసోసియేషన్ ప్రతినిధులు కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షుడు బి.రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, మహ్మద్ యూసఫ్, సమీవుల్లా, బుర్ర ఝాన్సీ, కృష్ణ, నల్లప్ప, శ్రీను, అమీన్, పాషా తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌కు సీఎం నివాళి



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వానం

తన మనవడి వివాహానికి హాజరుకావాల్సిందిగా కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమూద్‌అలీ దంపతులు. చిత్రంలో ఎమ్మెల్యే కేటీఆర్ తదితరులు

మైటోకాండ్రియా పనితీరుపై ప్రొటీన్స్ ప్రభావం

సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఒకే తరహా ప్రొటీన్ కణజాలం ఒకేలా పనిచేసినప్పటికీ, మైటోకాండ్రియాలోని ప్రొటీన్ పనితీరును అందులో ఉన్న లిపిడ్స్ ప్రభావం చూపుతాయని సీసీఎంబీ పరిశోధనల్లో వెల్లడయింది. సెంటర్ ఫర్ మాలిక్యులర్ బయాలజీలో డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి పరిశోధనలో వెలుగులోకి వచ్చిన అంశాలు నేచర్ కమ్యూనికేషన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. మొక్కలు, జంతువుల్లో శ్వాస క్రియలో మైటోకాండ్రియా కణాల లోపల ఉన్న పొరల్లో రసాయన ప్రక్రియ జరుగుతుంది. ఇది జీవుల మనుగడకు కీలకం. మైటోకాండ్రియా లోపలి పొరల్లో కీలకమైన కార్డియోలిపిన్ పరిశీలించిగా నిర్మాణాల్లో తేడాలను గుర్తించారు. ఈ విభిన్న కార్డియో లిపిన్‌లు వివిధ రకాల కణాలు వేర్వేరు పరిస్థితుల్లో మనుగడ సాగించేందుకు సహకరిస్తాయని డాక్టర్ స్వాతి రాయ్‌చౌదరి బృందం పరిశోధనల్లో తేలింది.



బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

మాదిగ అమరుల త్యాగాల మీద మందకృష్ణ భోగాలు

- టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ


బర్కత్‌పుర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరుల త్యాగాల పునాదుల మీదనే మందకృష్ణ మాదిగ భోగాలు అనుభవిస్తున్నారని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. 30ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో అమరుల కుటుంబాలను మందకృష్ణ ఏనాడూ పరామర్శించలేదని విమర్శించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో.. వర్గీకరణ ఉద్యమ అమరుల కుటుంబ సభ్యులు మునుగు అంజయ్య, ఇందిరమ్మ, నడిమోది కావేరి, పొన్నాల యాదయ్యలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అగ్రకుల నేతల ఇళ్లలో పెళ్ళిళ్లు, చావులకు వెళ్లే సమయం ఉన్న మందకృష్ణకు అమరుల కుటుంబాలను పరామర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు. ఆయన బీజేపీతో కుమ్మక్కై, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా అమలు కాకుండా కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మార్చి 1న అన్ని జిల్లా కేంద్రాల్లో అమరుల సంస్మరణ కార్యక్రమం, మార్చి 19న హైదరాబాద్‌లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరుల కుటుంబాల్లో ఇంటికి ఒక ఉద్యోగం, రూ.50 లక్షల ఆర్థిక సహాయం చేయాలని వంగపల్లి డిమాండ్ చేశారు.

ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్ల శాఖ రోల్ మోడల్



జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్‌కు ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్లను పంపిణీ చేస్తున్న పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా

సైదాబాద్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక వినియోగంలో తెలంగాణ జైళ్లశాఖ రోల్ మోడల్‌గా నిలిచిందని రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు చైర్మన్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ వీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్(ఐసీజేఎస్)లో భాగంగా శుక్రవారం చంచల్‌గూడలోని సీకా హాల్‌లో రాష్ట్రంలోని అన్ని జైళ్లకు రూ.2కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన హై టెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రాతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఐసీజేఎస్ వ్యవస్థలో క్రిమినల్ జస్టిస్‌లో ప్రధాన స్తంభాలైన పోలీస్, కోర్టులు, జైళ్లు, ప్రాసిక్యూషన్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ల డేటాబేస్‌లను డిజిటల్‌గా లింక్ చేయడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేయవచ్చని అన్నారు. డిజిటలైజేషన్‌లో పోలీస్, జైళ్లశాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని కొనియాడారు. జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ జైళ్లలో నూతన టెక్నాలజీ వినియోగంపై ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా జైళ్ల డీజీ, ఐజీల సదస్సులో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారని తెలిపారు. కార్యక్రమంలో ఐజీ వై.రాజేష్, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, జైలు సూపరింటెండెంట్లు నవాబ్ శివకుమార్ గౌడ్, రామచందర్, కళాసాగర్, సంతోష్‌రాయ్, లక్ష్మీశ్రీనాథ్, వెంకటేశం, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర, జిల్లా, సబ్ జైలు అధికారులకు హైటెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను అందజేశారు.



ఎల్జీబీటీక్యూ హిస్టరీ మంత్

ఎల్జీబీటీక్యూ హిస్టరీ మంత్ సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్‌లోని లామాకాన్‌లో లెస్బియన్, గే, బై సెక్సువల్, ట్రాన్స్ క్వీర్ వ్యక్తుల హక్కుల మీద చర్చాగోష్ఠి జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు సునీల్‌కుమార్ రెడ్డి, సీనియర్ నటుడు ఎల్‌బీ శ్రీరాం, సీనియర్ జర్నలిస్టు ప్రేమమాలినితో పాటు పలువురు హక్కుల కార్యకర్తలు, రచయితలు పాల్గొని వివిధ అంశాలపై సంభాషించారు.

అనాథాశ్రమాల్లో విద్యార్థులను ఆదుకుంటాం

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): అనాథాశ్రమాల్లో చదువుతున్న విద్యార్థులను అన్ని రకాలుగా ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి ఓల్డ్ ఎయిర్‌పోర్టు రోడ్డులో ఉన్న తారా హోమ్ అనాథాశ్రమంలో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లతో విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. కార్యక్రమంలో అడవుల సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం, సోలార్ విద్యుత్, పౌష్ఠికాహారం, లైఫైట్ ఇరిగేషన్, మానవుడి అవయవాల పనితీరుకు సంబంధించి విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆకేశ్వర్‌రావు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ లో టీచర్లు, విద్యార్థులు



అనాథాశ్రమంలో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ అనుదీప్

సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ భేష్

అడ్డగుట్ట: తమ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఫెయిర్‌లో ఆసక్తికరమైన విషయాలు తెలుసుకునేందుకు తోటి విద్యార్థులు ఆసక్తిగా ఉన్నారని అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు. శుక్రవారం ఈ స్కూలులో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు జూపార్క్, వాలినో, వాటర్ ఫంక్షన్, నీటి డిస్‌పెన్సరీ, వాటర్‌సైకిల్, పనికిరాని వస్తువులతో, విత్తనాల జెర్మినేషన్, కిడ్నీ ఫంక్షన్, ఊపిరితిత్తుల వైద్యంపై అవగాహన, సోలార్ సిస్టమ్, చంద్రాయాన్3, కూలర్, వంటి అట్టబొమ్మలతో తయారు చేసి ప్రదర్శనలను ప్రదర్శించారు. కార్యక్రమంలో లావణ్య, టీచర్లు ఉమశ్రీ, హిమబిందు, పల్గునరావు, ప్రగతిదేవి, జ్యోతిలక్ష్మి, సుగుణ, మణికంఠ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్పీ కళాశాలలో ఘనంగా సైన్స్‌డే



సైన్స్ డే వేడుకలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ హేమలత

పద్మారావునగర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): జాతీయ సైన్స్ డే సందర్భంగా పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో శుక్రవారం సై-రైన్ 2025 పేరుతో శిబిరం నిర్వహించారు. లైఫ్ సైన్సెస్, కెమెస్ట్రీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్,కంప్యూటర్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరానికి టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ కేంద్రానికి చెందిన సైంటిఫిక్ ఆఫీసర్ రజినీష్ దొంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మానవాళి సంక్షేమానికి ఉపయోగపడే సైన్స్ ఆవశ్యకతను, తాజా ప్రయోగాలను, సైన్స్ గొప్పతన్నాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేసారు. కళాశాల పాలక మండలి చైర్మన్ హరినాథ్‌రెడ్డి, కార్యదర్శి రంగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, వైస్‌ప్రిన్సిపాల్ అమర్‌నాథ్‌శర్మ, లైఫ్ సైన్సెస్ హెచ్‌ఓడీ రజని, అధ్యాపకులు పాల్గొన్నారు.



లాలాపేట్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నమూనాలను ఆసక్తిగా తిలకించారు. - తార్నాక

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



రోగుల అనారోగ్య వివరాలను తెలుసుకొంటున్న వైద్యులు

పద్మారావునగర్, ఫిబ్రవరి 28, (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ చాచానెహ్రూనగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్, రెయిన్‌బో హోమ్స్, డాక్టర్.బీఆర్.అంబేడ్కర్ కమ్యూనిటీ అండ్ కేర్ లెర్నింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కుర్మ హేమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పేదలు ఎక్కువ నివసిస్తున్న బస్తీల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలని తెలిపారు. ఈ శిబిరంలో కిమ్స్ ఆస్పత్రికి చెందిన జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాల వైద్యులు పరీక్షలు నిర్వహించారు. రెయిన్‌బో ఫౌండేషన్ ఇండియా ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రీలత, సిటీ డెస్క్ కోఆర్డినేటర్ క్రాంతికిరణ్, ప్రాజెక్ట్ ఇన్‌చార్జి సుజాత, సీబీసీ కోఆర్డినేటర్ సంధ్యారాణి, టీచర్ వెంకటలక్ష్మి, కిమ్స్ ఆస్పత్రి కోఆర్డినేటర్ విక్రమ్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధి వెంకటనారాయణ, కోఆర్డినేటర్ నర్సింగరావు, సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్, లక్ష్మీపతి, విజయ్‌పాల్, జావేద్, అన్వర్, డి.సుదర్శన్‌బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

తార్నాక, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం లాలాపేట్‌లోని నఫీస్ గార్డెన్‌లో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించిన ఆదం సంతోష్ కుమార్ పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ వైస్‌ప్రెసిడెంట్ ఆదం సుజన్, అమర్నాథ్ గౌడ్, బ్రహ్మాజీ, కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవరంగ్ వార్షికోత్సవం

మారేడుపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కస్తూర్బా గాంధీ డిగ్రీ, పీజీ కళాశాలలో నవరంగ్ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల కార్యనిర్వాహక సభ్యులు నరోత్తమ్ రెడ్డి, మహ్మద్ ఫహీముద్దీన్, సురేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.రాజశ్రీ, అధ్యాపకబృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

బోధనా పద్ధతులు.. సాంకేతికతపై జాతీయ సదస్సు

మారేడుపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఆధునిక విద్యారంగంలో బోధనా పద్ధతులు సాంకేతికత జోక్యం ద్వారా గుర్తింపు బడ్డాయని తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ఎస్‌కే. మహ్మద్ అన్నారు. శుక్రవారం మారేడుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ సైన్సెస్ కళాశాలలో భాషా బోధన సాంకేతిక సాంప్రదాయాలు ఆచారాలు విలువలను సమగ్ర పరచడం అనే అంశంపై కళాశాల తరగతిలో శుక్రవారం జరిగిన జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కళాశాలచైర్మన్ వి.రాజశేఖర్, విజ్ఞాన్ జ్యోతి కమిటీ సభ్యులు డాక్టర్ డీఎన్.రావు, కె.హరిచంద్ర ప్రసాద్, సాహెబ్, అచ్యుత రాంప్రసాద్ తదితరులతో కలిసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహ్మద్ మాట్లాడుతూ.... ఇటువంటి సదస్సులను నిర్వహించడం వల్ల విద్యార్థుల మేధస్సును పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. కళాశాల చైర్మన్ వి.రాజశేఖర్, కళాశాల డిప్యూటీ డైరెక్టర్ ఎన్.అరుణ, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రమణ, డాక్టర్ డీఎం.రావు తదితరులు ప్రసంగించారు. సదస్సు ముగింపు కార్యాక్రమంలో గౌరవఅతిథిగా సాంస్కృతిక అకాడమీ డైరెక్టర్, ప్రొఫెసర్ పి.మధుసూదన్ పాల్గొన్నారు.



జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్‌చైర్మన్ ఎస్‌కే.మహ్మద్, ప్రతినిధులు

మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మాదకద్రావ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనం అవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సుమష్టిగా కృషి చేయాలని బేగంపేట్ ఏసీపీ పి.గోపాకృష్ణమూర్తి విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డ్రగ్స్ నివారణ చర్యలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. ఈ క్రమంలో విద్యాలయాల్లో మొదలుకొని కార్పొరేట్ కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతుదని తెలిపారు. శుక్రవారం బోయిన్‌పల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బోయిన్‌పల్లి పోలీసులు డీఐ సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలతో భవిషత్‌లో జరుగనున్న పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బేగంపేట్ ఏసీపీ పి.గోపాలకృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. మాదక ద్రవ్యాల నిరోధానికి విద్యార్థులు, తల్లితండ్రులు సహకరించాలని పిలుపునిచ్చారు.



బోయిన్‌పల్లి బాలికల ఉన్నత పాఠశాలలో డ్రగ్స్‌పైన అవగాహన కల్పిస్తున్న ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, డీఐ సర్దార్ నాయక్

పౌరుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలు: డీటీ

పద్మారావునగర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పౌరుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని సికిందరాబాద్ డిప్యూటీ తహసీల్దారు రంజని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐడీహెచ్ కాలనీలో నిర్వహించిన అవగాహనా శిబిరానికి అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ...షెడ్యూల్డు కులాలు, తెగల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని ప్రజలు సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కులవివక్ష, అంటరానితనం పేరుతో ఎవరైనా దూషిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, దళితుల హక్కులను రక్షించటానికి చట్టపరంగా అన్ని చర్యలను తీసుకుంటారన్నారు. ఆర్ఐ ఆదిల్, స్థానిక నాయకులు ఎంఎం.రాజు, మధురవీరన్, రమేష్‌బాబు పాల్గొన్నారు.



అవగాహన కలగజేస్తున్న డిప్యూటీ తహసీల్దారు రంజని

నాణ్యమైన విద్యుత్ కోసం నిధులు ఇవ్వండి



ఎంపీ ఈటలకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

తిరుమలగిరి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో వార్డ్-7 పరిధిలో నాణ్యమైన విద్యుత్‌ను పౌరులకు అందించడానికి విద్యుత్ పరికరాలు కొనుగోలు చేయడానికి నిధులు మంజూరుచేయాలని కంటోన్మెంటు బోర్డు 7వ వార్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం శామీర్‌పేట్‌లోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిశారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, తీగలు మార్చి కొత్తవి ఏర్పాటు చేయాలని, అందుకు సుమారు కోటి రూపాయలు అవసరమని విద్యుత్ అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. ఎంపీ బడ్జెట్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు ఎంపీ ఈటల సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి

విజయ డెయిరీ మినీలారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి : టీటీయూసీ

తార్నాక, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): విజయ డెయిరీ మినీ లారీ ఓనర్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ (టీటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శోభన్‌రెడ్డిని తార్నాకలోని ఆయన కార్యాలయంలో కలిసి విజయ డెయిరీ మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూరపాక అంజి, బాలరాజు మాట్లాడు తూపాల సప్లయ్ రేట్లు తక్కువగా ఉండటం వల్ల తమకు గిట్టుబాటు కావడం లేదన్నారు. ఇప్పటికైనా విజయ డెయిరీ యాజమాన్యం, అధికారులు స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మినీలారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమిత్ బాయ్, హుస్సేన్, శంకర్, కిషన్, యాదగిరి, నయిమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలి: డీబీఎఫ్



మారేడుపల్లి రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న డీబీఎఫ్

అడ్డగుట్ట, పిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): విద్యకు 15 శాతం వడ్జెట్ కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శుక్రవారం లాలాగూడ రైల్వేస్టేషన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం నుంచి అడ్డగుట్టలో ఉన్న మారేడుపల్లి రెవెన్యూ కార్యాలయం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీబీఎఫ్ పాదయాత్రకు ఎంవీఎఫ్ జాతీయ కార్యదర్శి ఆర్.వెంకట్‌రెడ్డి సంఘీభావం తెలిపారన్నారు. అనంతరం మారేడుపల్లి తహసీల్దార్‌కు మెమొరాండం సమర్పించామన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఉమక్క, బన్నమ్మ, చిత్రపులి, నవీన్, ఐశ్వర్య, శారద, సునీత, చంద్రకళ; తల్లుల సంఘం నాయకురాళ్లు సువర్ణ, రమ, పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

తిరుమలగిరి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బొల్లారంలోని రేణుకాఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఆయనకు పూజారులు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో దేవాలయ ప్రెసిడెంట్ నరహరి, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, అరుణ్, రవీందర్ రెడ్డి, వెంకట్, ప్రేమ్, భక్తులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు

అమావాస్య అన్నదానం

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): అన్నార్థులకు అన్నదానం చేయాలనే సంకల్పంతో ఆరుగురు మిత్రుల సంకల్పం నేడు వందలాది మందికి కడుపునిండుతోంది. మినిస్టర్ రోడ్డులోని డీవీ కాలనీలోని శ్రీనివాస్, భావిక్, మనోజ్, జయేష్, ప్రకాష్, వినోద్ 2023 డిసెంబర్ 12న 40 మందికి ఆకలితో ఉన్న వారికి కడుపు నింపుదామనే ఉద్దేశంతో తమ సొంత నిధులతో అన్నాదానం నిర్వహించారు. ఆ రోజు అమావాస్య. ఇది కాలక్రమేణా ప్రతి అమావాస్య నాడు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నేడు ఈ కార్యక్రమ ఉద్యమంలో 14 మంది మిత్రులు చేరడమే కాక ప్రతి అమావాస్య నాడు దాదాపు 800 మందికి పైగా అన్నార్థుల ఆకలిని తీరుస్తున్నారు.

మహంకాళి దేవాలయంలో...

తిరుమలగిరి ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): అమావాస్య సందర్భంగా శుక్రవారం లాల్‌బజార్ మహంకాళి దేవాలయంలో అమ్మవారికి అమావాస్య అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో యశ్వంత్‌కుమార్ పర్యవేక్షణలో దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కంటోన్మెంటు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ప్యారసాని గౌరీశంకర్, బోర్డు మాజీ సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీ, వార్డ్-7 బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జితేందర్, చిన్నన్న, పి.రాజు, నాగులు, వేణు, సురేష్, బీఆర్ఎస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు అనురాధ రెడ్డి పాల్గొన్నారు.

రైల్వేలో 85 మంది ఉద్యోగ విరమణ

చిలకలగూడ, ఫిభ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న 85 మంది ఉద్యోగులు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. హెడ్ క్వార్టర్స్, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లతో పాటు లాలాగూడ వర్క్‌షాపులో వీరు విధులు నిర్వహించారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయాలు సందడిగా మారాయి. వారికి రావాల్సిన గ్రాట్యూటీ , ప్రావిడెంట్ ఫండ్, సీజీఐఎస్ మొత్తాలు వారి బాంక్ ఖాతాల్లో జమ చేస్తూ, పెన్షన్ పత్రాలను అందజేశారు.



రవీంద్ర రాజును సత్కరిస్తున్న ఉద్యోగులు